గగనంలో దివ్యత్వాన్ని చూస్తుంది వేదాంతం. శూన్యాన్ని చూస్తుంది విజ్ఞానం. ఇలలో జీవజాలాన్ని చూస్తుంది విజ్ఞానం. అంతా భ్రమ అంటుంది వేదాంతం.

సారీ! ఇది వేదాంతం కాదు, విజ్ఞానం కాదు.

గగనానికి ఇలకూ బహు దూరం అంటుంది త్యాగయ్య సంగీతం. ఆయన భావాలెప్పుడూ గగనం చుట్టూ తిరిగేవి. ఆయన కీర్తనలన్నీ ఇలలో సుస్థిరమయ్యాయి.

గగన్, ఇల, త్యాగరాజు ఉన్నప్పటికీ – సారీ! ఇది సంగీతం కాదు.

“ఇది ఇండియా. ఇక్కడ ఎమర్జన్సీ విధించినందుకు పదవి పోగొట్టుకున్న నాయిక, ఐదేళ్లు తిరక్కుండా మళ్లీ తిరుగులేని నాయిక కాగలదు. అవినీతికి పాల్పడినందుకు ఎన్నికల్లో పాల్గొనే హక్కు కోల్పోయిన నాయకుడు పెట్టిన పార్టీకి, జనం పట్టం కట్టగలరు. అతడి తనయులు అనుభవంలేని పసివారైనా ఉన్నత పదవులు అలంకరించగలరు. అవినీతిపై ధ్వజమెత్తిన నాయకులు కూడా ఆ పార్టీకి కొమ్ము కాయగలరు” అంటుంది రాజకీయం.

సారీ! ఇది రాజకీయం కాదు.

‘దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్’ అంటే – మనుషులూ మట్టీ ఒకటేననీ, దేశం నాయకులదనీ – అన్నది అసహాయ మేధావుల ఆక్రోశం.

ఏమో! ఇది ఆక్రోశం కావచ్చు.

“మన దేశంలో ప్రజలే నాయకుల్ని ఎన్నుకుంటారు. కానీ ఇక్కడ నాయకులు వేరు, ప్రజలు వేరు. మనుషులంతా కలిసి దేశమైతే, ఆ దేశం కోసం నేనేం చెయ్యలేను. విడివిడిగా మాత్రం దేశంలోని మనుషులకి ఎంతోకొంత చెయ్యగలను” అంటాడు డిటెక్టివ్ వెంకన్న.

*ఔను! ఇది పైవన్నీ కలిసిన డిటెక్టివ్ వెంకన్న పరిశోధన!*

**వచ్చే సంచికలో ప్రారంభం!**




వర్ణచిత్రం : ఐ.జె.యస్. సన్యాసిరావు (అరసవిల్లి)

శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

'కౌముది' వెబ్ మాసపత్రిక

మరియు

'రచన' మాసపత్రిక - సంయుక్త నిర్వహణలో

రచన ఇంటింటిపత్రిక

# కథల పోటీ - 2017

**బహుమతులు:** ***పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన 20 కథలకు ఒక్కొక్కదానికీ రూ. 1500 /-***

***అత్యుత్తమ కథ (ఒక కథకి) రూ. 5000 /-***

**రచయిత/త్రులకి సూచనలు**

- కథాంశం ఏదైనా - కుటుంబ సంబంధాలకి, మానవీయ విలువలకి, నవ్యతకి, సృజనాత్మకతకీ పెద్దపీట వేసే రచనల్ని ఆహ్వానిస్తున్నాం.
- ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ) ప్రచురితం కాని రచనలని మాత్రమే పోటీకి పంపించండి.
- ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు కూడా పోటీకి అర్హం కావు.
- పై అంశాలని ధృవీకరిస్తూ హామీపత్రం తప్పని సరిగా జతపరచాలి. హామీ పత్రం లేని రచనలు పరిశీలించబడవని గమనించగలరు.
- ప్రచురణకు అంగీకరించని వ్రాతప్రతులని త్రిప్పి పంపడం సాధ్యం కాదు. వాటి కాపీలు తీసి ఉంచుకోవడం మంచిది.
- రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత/త్రి అసలు పేరు, పూర్తి చిరునామా తప్పని సరిగా వ్రాయాలి.
- పోటీలలో ఏ బహుమతి పొందిన కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత రచయిత/త్రి వెనక్కి తీసుకునే అవకాశం లేదని గమనించండి.
- వ్రాతలో కథ 10 పేజీలు మించకుండా ఉంటే మంచిది.
- పోటీ ఫలితాలు **కౌముది.నెట్** లోనూ, 'రచన' మాసపత్రిక (మే 2017 సంచిక) లోనూ ప్రచురించబడతాయి.
- బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
- బహుమతికి ఎంపిక కాని కథలలో కొన్నింటిని సాధారణ ప్రచురణకు తీసుకోవడం జరుగుతుంది.
- బహుమతి పొందిన కథలు 'కౌముది' వెబ్ పత్రికలో క్రమంగా, రచన మాసపత్రికలో వీలువెంబడి ప్రచురించబడతాయి.

**పోటీ కథలు మాకు అందవలసిన చివరి తేది: ఫిబ్రవరి 5, 2017 ఫలితాల ప్రకటన: మే 1, 2017**

**మీ రచనలు పంపించాల్సిన చిరునామా:** **రచన మాసపత్రిక**
**1-9-286/2/P విద్యానగర్ , హైదరాబాదు 500 044**
లేదా
**కౌముది, 4251 ఎస్క్యుడో కోర్ట్, డబ్లిన్ - 94568, యు.ఎస్.ఎ**
ఇ-మెయిల్: ఎడిటర్ @ కౌముది.నెట్ (కె ఒ యు ఎం యు డి ఐ . నెట్)

సూచన: ఇ -మెయిల్లో పంపించే కథలు యూనికోడ్ ఫార్మాట్‌లో పంపించండి.

**తెలుగు కథా రచనకి ప్రోత్సాహం – ఉత్తమ కథలకి సముచిత పురస్కారం**

సంపుటి : 16
సంచిక : 9
డిసెంబరు : 2016

రచన ఇంటింటిపత్రిక

295

పేజీలు : 100
వెల :
₹ 30/-


ముఖచిత్రం :: అలనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌తో బాపు రమణలు :: ఆన్‌యకర్ : గోటేటి రామారావు


చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
ఇ–మెయిల్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శించండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్



సంపాదకీయం 5

కథ-కమామీషూ

ప్రత్యేక రచన లు : పురాణం సుబ్రహ్మణ్యశర్మ 6 : 88

'బాపు స్మరణీయం'

బాపురమణలు మరియు విడియో పాతాలు – శ్రీరమణ
పేజీలు : 91 – 98

## సీరియల్ రచనలు

మనస్సాక్షి – బీనాదేవి 11
సిగ్గుమాలినవాడు – క్రొవ్విడి లక్ష్మన్న 51

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ – 295 – నిర్వహణ : సుధామ 8
కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 7
ఫేమిలో ఆల్బమ్
– మల్లాది వెంకట కృష్ణమూర్తి 46
సాహితీ వైద్యం – వసుంధర 29
ప్రముఖుల ఉత్తరాలు – నండూరి రామమోహనరావు
బాపు : ముళ్లపూడి వెంకట రమణ 78
ఉత్తరరచన 89

## కథలు

కథాపీఠం కథ ...
ఇల్లు – సి.వి. శాస్త్రి 28
సింధూరం
– ఎల్. నరేంద్రనాథ్ 37
ఆకాశంలో పారిజాతం – శ్రీవిరించి 41
సబ్బుబిళ్ళ – 'కుంతి' 67
రావి శాస్త్రి 'అధికారి'– కాళీపట్నం రామారావు 70
అనగనగా ఒక మంచి కథ ...
వర్షం – రాచకొండ విశ్వనాథశాస్త్రి 72
జీవితం ప్రవహించాలి – యల్లాప్రగడ 81
శవం – డా॥ పి.వి. రమణ 87

## కార్టూన్లు

జయదేవ్ 99

బాలి : గోపాలకృష్ణ : అక్కడక్కడక్కడా


వచ్చే సంచికలో కథకులు : ఐ. రాజ్‌వహాన్ : నల్ల భూమయ్య : ఎలక్షాన్ తదితరులు

అనగనగా ఒక మంచి కథ : క్రొవ్విడి లక్ష్మన్న


ది వ్యూస్, ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్‌డ్ అండ్ స్టేట్‌మెంట్స్ మేడ్ బై ది రైటర్స్, ఆథర్స్ అండ్ రీడర్స్ నీడ్ నాట్ నెససరిలీ బి దోస్ ఆఫ్ ది ఎడిటర్ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ రచన ఇంటింటి పత్రిక. ఆల్ డిస్ప్యూట్స్ విల్ కమ్ అండర్ ది ఎక్స్‌క్లూజివ్ జ్యూరిస్‌డిక్షన్ ఆఫ్ రెస్‌పెక్టివ్ కోర్ట్స్ అండ్ ఫోరమ్స్ సిట్యుయేటెడ్ ఇన్ హైదరాబాద్ సిటీ ఓన్లీ.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు

కవన శర్మ

అత్తలూరి నరసింహారావు

వసుంధర

కోడూరి శ్రీరామమూర్తి

కేతు విశ్వనాథరెడ్డి

డా. ఎన్. సురేంద్ర

వై. రాంబాబు & శాయి

డా. డి.వి.ఆర్. పూషా




రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!


**'రచన' కార్యాలయం**

**చిరునామా**

1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

***సంపాదకుడు***

**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


# సంపాదకీయం



క్షరం క్షరము కానిది.

అందుకు తార్కాణం లభ్యమైన వేల సంవత్సరాల క్రిందటి శిలాజాలు మీది ఆనాటి లిపిలోని అక్షరాలే! భాష మనుగడ శాశ్వతం కావాలంటే అక్షరం మనుగడ శాశ్వతం కావాలి.

ఈ సత్యాన్ని దృష్టిలో ఉంచుకునే అలనాటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు పాఠశాలలో సులభంగా తెలుగు బోధించడానికి అనువుగా దృశ్యశ్రవణ విద్యాబోధానా విధానానికి శ్రీకారం చుట్టి, అధునిక టెక్నాలజీ ద్వారా విడియో పాఠాల రూపకల్పన అనే బృహత్తర ప్రణాళికను బాపు- రమణల భజస్కంధాల మీదుంచారు. నాలుగైదేళ్లపాటు మిగతా అన్ని వ్యాపకాలూ మానుకుని వారు ఈ అపురూప విడియో పాఠాల తయారీలో తలమునకలైనారు. మొదటి విడతగా చిన్న తరగతులకు 33 పాఠాల రూపకల్పన చేశారు. 17 జూన్, 1987న ఆ విడియో పాఠాలు సాధికారంగా విడుదల చేయబడ్డాయి.

అప్పుడు చూసిన వారంతా 'న భూతో న భవిష్యతి' అన్నారు.

కానీ ఆ తరువాతి కాలంలో జరిగిన పరిణామాల కారణంగా ఆ విడియో పాఠాలు అటకెక్కేయి. వాటి ఆచూకీ...???

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఒకనాటి ఎన్టీర్ అనుయాయులే కాబట్టి కలివిడిగా గానీ, విడివిడిగా గానీ పూనుకుని ఆ విడియో పాఠాలను త్రవ్వితీసి జీవం పోయాలని కోరుకోవడంలో అనుచితమేమీ లేదనుకుంటున్నాము.

1980ల నాటికన్నా ఈనాడు కెజి పిల్లలు కూడా ఐ-పాడ్‌లు మరిగేరు కదా! ఆ విడియో పాఠాలు నేటి టెక్నాలజీలో అతి సులువుగా ఇమిడిపోతాయి. అలా జరిగిన నాడు తెలుగు భాష మనుగడ ప్రశ్నార్థకం కాబోదనడంలో సందేహం లేదు!

ఢిల్లీ తెలుగు, ఇంగ్లీషు తెలుగు, ముంబయి తెలుగు, అమెరికా తెలుగు, బెంగాలీ తెలుగు, తమిళ తెలుగు, అదిలాబాద్ తెలుగు, గుంటూరు తెలుగు.... ఇలా ఎన్ని తెలుగు యాసలున్నా అన్ని ప్రాంతాలకూ తెలుగు భాషాక్షరాలు ఒక్కటే!

అందుకే ఇరు రాష్ట్రాలలో ఉన్న భాషా సాహితీవేత్తలు ఇందుకు పూనుకోవాలి. ముఖ్యంగా ఇటు కె.వి.రమణాచారి గారు, అటు మండలి బుద్ధప్రసాద్‌గారు పూనుకుంటే వారికి ఇదేమంత కొరకరాని కొయ్యేం కాబోదు!

✪ ✪ ✪




కాలేజీ వార్షిక సంచికలు మనందరికీ సుపరిచితమే! అయితే జి.యం.సి. (గుంటూరు మెడికల్ కాలేజి) వారి వార్షిక (1981) సంచిక 'ఉదయిని'కి ఓ ప్రత్యేకత ఉంది. బాపుగారు ఆ సంచికలోని దాదాపు 30కిపైగా రచనలకి బొమ్మలు వేసిచ్చారు. దాంతో అది ఓ పత్రిక రూపాన్ని సంతరించుకుంది. చాలాచాలా మంచి మంచి బొమ్మలున్న 'ఉదయిని' ఆఏటి జి.యం.సి. విద్యార్థులకే పరిమితమైంది.

ఈ సంచికలో ప్రచురితమైన 'సింధూరం', 'శవం' కథలలోని పరిస్థితులు ఈనాటికీ మారలేదన్న సత్యాన్ని తెలుపుడు చేస్తాయి. ఆ నాటికి పురాణంగారు ప్రముఖ సంపాదకులైనా 'ఉదయిని'లో రెండు ప్రత్యేక రచనలు చేయడం విశేషం! ఈ సంచికలోని 'బాలి' కార్టూన్లు కూడా ఆ కోవకే చెందుతాయి.

ఈ మా సరికొత్త ప్రయత్నం రచనాభిమానులను అలరిస్తుందని నమ్ముతున్నాం!

**295**

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# శవం

డా॥ పి.వి.రమణ

*కథల్లో హ్యూమరు, కన్నెపిల్ల జడలో కొంటెగా నవ్వే మల్లెపూల దండ లాంటిది. గుప్పుమంటున్న 'హ్యూమరు' వాసనలతో జడ వూపుకుంటూ ఈ కథ వయ్యారంగా మీ ముందుకొచ్చింది.*

*ఈ హ్యూమరు గుమగుమలు, వాలుజడ మెత్తని చురకలు, ఈ కథా కన్నెపిల్ల మొత్తంగా (పోలీసుల, శవాల కబుర్లతో కాస్త మొరటుగా ఉన్నా) ఇక మీకే సొంతం!*

**అ**ది పావన కృష్ణాతీరం.

పరమ పవిత్రం, వర్ణనాతీతం అన్పించింది.

బారేజి మీద నడిచి వెళ్తుంటే... దూరం నుండే కొన్ని సదృశ్యాలు, ఒడ్డు ప్రక్కనే గుడ్డలుతికేవాళ్ళు, బర్రెలను అతి శుభ్రంగా కడిగేవాళ్ళు, నీటి ముఖం చూడని వాళ్ళలా, తనివితీరా ఈత గొట్టేవాళ్ళు, పేరు దేవుడిది పెట్టి స్నానాదులు గావించే వాళ్ళు...

ఇత్యాదులతో సాగిపోతున్న నీళ్ళలో తెల్లని మనుష్యాకారం లాంటిది కన్పించింది నాకు.

వంతెన మీద నుండి చూస్తున్న నాకు ముఖకవళికలు పోల్చుకోలేకపోతున్నాగాని, అదొక మగమనిషిదని, వయస్సులో కుర్రవాడని తెలుస్తోంది.

బహుశా ఆత్మహత్యేమో! చనిపోయి ఎన్ని రోజులయిందో గాని, శవం మాత్రం ఉబ్బిపోయి, అసహ్యంగా ఉంది. నీటి అలలకు ఊగుతూ, రెల్లుగడ్డి, కర్రముక్కలతో, తెల్లని నురగ చుట్టూ పేర్కొని, చూడడానికి ఓ మోడ్రన్ ఆర్ట్‌లా ఉంది. ఏవి కాళ్ళో, ఏది తలో పోల్చుకోలేనంత భయకరంగా ఉంది. సౌండ్ ఎఫెక్టులేని ఓ 'ఎగ్జార్సిస్ట్' తరహా సిన్మాలా ఉంది, చెప్పాలంటే – నా భాషలో.

ఆత్మహత్యకు కారణమేమిటో? ప్రేమ విఫలమో? నిరుద్యోగి నిరాశో? మరేమిటో?

నే చూసిన దృశ్యాన్ని చూడటానికి ఓ గుంపు పోగయింది.






తలొకమాట, తలొక కథ కల్పించుకొని ఎవరికి వారు సంతృప్తి చెందుతున్నారు.

నాకు ఏం చెయ్యాలో తోచలేదు, ఏ విధంగానైనా చని పోయిన మనిషిని (అంటే ఆ శవానికి) ఆ పరిస్థితి నుండి ఎలా బయట పడెయ్యాలో అర్థం కాలేదు నాకు.

ఓ నిర్ణయానికి వచ్చి, దగ్గర్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ దగ్గరకెళ్ళి కంప్లయింట్ చేశాను.

మరీ సిన్మాలలో పోలీసులా కాకుండా, మర్యాదగానే మాట్లాడాడు. చేతనయినంత వరకు జాలిని కురిపించాడు, మధ్య మధ్యలో డ్యూటీ నిర్వర్తిస్తూనే (విజిల్స్ వేస్తూ, చేతు లూపుతూ).

చివర్లో ఎన్నో నెంబరు లాకు దగ్గర శవం పడుందని అడిగితే, లాకు నెంబరు చూడటానికి వెళ్ళాను.

వెళ్ళొచ్చి నెంబర్ చెప్పేలోగా కానిస్టేబుల్, ఆ ట్రాఫిక్ సెంటర్‌లోంచి తప్పుకున్నాడు.

ఎక్కడకెళ్ళాడాని చుట్టుపక్కల కలయచూస్తే దూరంగా ఓ కిళ్ళీ కొట్టులో చుట్ట తాగుతూ (దబాయింపు బాపతు అనుకుంటా) కన్పించాడు.

పట్టువదలని (రిఫర్డ్) విక్రమార్కునిలా పోలీసుగార్కి నెంబరు చెప్పాను.

"ఆ నెంబర్ లాకు కృష్ణాజిల్లాలోకి రాదండి! కాబట్టి నేనేం హెల్ప్ చెయ్యలేనండి. నేను విజయవాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వాడిని. మొదటి మూడు లాకుల వరకే కృష్ణా జిల్లాదండి. మిగతా లాకులన్నీ గుంటూరు జిల్లాలో వండి. మీరు గుంటూరులో ఎక్కడన్నా రిపోర్టు చెయ్యండి" అన్చెప్పి దబాయింపు చుట్ట కాల్చుడులో మునిగిపోయాడు.

పాపం! ఓ శవమా నిన్నా దేవుడే భ(ర)క్షించాలి!

కనీసం తొందరగా పృట్రిఫై చెయ్యమని ఆ బాక్టీరియా నన్నా వేడుకుంటా, మర్చిపోవటానికి ప్రయత్నిస్తా నేస్తం... నన్ను క్షమించు!

దగ్గర్లోనే వుంది మన జనాభా దేవత 'కనకదుర్గ'.

ఆవిడెందుకు చెయ్యదో నీకు సాయం?

ఓహో! శవానివి నువ్వడగలేవు...

రాయి కాబట్టి ఆమె హెల్ప్ చెయ్యలేదు. సరిపోయింది... జత కుదిరింది.

'వంతెన వుంది కాబట్టి ఇక్కడితో ఆగింది నీ ప్రయాణం'

మర్చిపోటానికి ప్రయత్నిస్తా నేస్తం.

అంతకంటే నీకేం చెయ్యలేను... క్షమించు! ✪

# ఉత్తర రచన

'రచన రజతోత్సవ సంపుటి'కి అభినందనలు!

ఈ నెల 'రచన'లో విమర్శలతో వచ్చిన ఉత్తరాలు ఆశ్చర్య పరిచాయి. బాపుగారి గురించి తెలియని ఎన్నో విషయాలు మీ పత్రిక ద్వారా నేను తెలుసుకున్నాను.

ఒక 20, 30 సంవత్సరాల తరువాత ఎవరైనా బాపుగారి మీద పరిశోధన చెయ్యదలుచు కుంటే, రిఫరెన్స్‌గా తప్పని సరిగా 'రచన' పత్రిక ఉండాలి అని నా అభిప్రాయము.

మీ పత్రికలో పాత కథలు ప్రచురించినందుకు కూడా విమర్శలు రావడము గమనించాను.

నేను మాత్రం 'రచనను ఎప్పుడూ తెలుగు 'రీడర్స్ డైజెస్ట్' అనే అనుకుంటాను. ఇంతవరకు ఎవరూ ఆ మాట ప్రస్తావించక పోవడము ఆశ్చర్యంగా అనిపించింది.

మిమ్మల్ని ఇంతవరకు కలువలేక పోవడము బాధగా ఉంది. అభినందనలతో...

– శశి సారది (సికింద్రాబాదు)

మీరు ఎంతో శ్రద్ధతో శ్రమతో 'రచన' రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి తేవడానికి సంకల్పించినందుకు మీకు అభినందనలు. దాదాపు 20 సంవత్సరాలుగా 'రచన' పాఠకులలో ఒకరిగా, అప్పుడప్పుడు రచయిత్రిగా 'రచన'లో నాకు అవకాశం దక్కడం, నా అదృష్టంగా భావిస్తున్నాను. 'రచన' మొట్టమొదటి సారి చూసినప్పటి నుండి దానికి నేను సంపూర్ణ అభిమానిని.

మీరు తలపెట్టిన ఈ యాగంలో ఒక నీటి బిందువుగా చేయగల సాయం, నేను చేయకపోతే అది నాకు నేను చేసుకున్న అవమానం. అందుకే ఈ చిన్న సాయం(రు.11,000/-) చేయాలని అన్పించింది. స్వీకరించగలరు.

ఆ సంచిక వెలువడినప్పుడు నాకు కూడా ఒక కాపీ పంపడం మరిచిపోరని ఆశిస్తూ... రచనాభిమాని

– తురగా జయశ్యామల (ముంబయ్)

*(రజతోత్సవ సంపుటి ప్రచురణలో భాగస్వాములయిన వారందరికీ కాపీ తప్పక పంపడం జరుగుతుంది. – సం॥)*

ఈ పాతికేళ్ళలో 'రచన' ప్రస్థానాన్ని మా (పాఠకులు) ముందు ఉంచడానికి మీరు చేస్తున్న ప్రయత్నం గొప్పది.

నా వంతుగా కొన్ని కథలు, కవితలు, ఉత్తరాలు 'రచన'లో చోటుచేసుకున్నందుకు చాలా గర్విస్తున్నాను. 'రచన' ఆరంభం నుండి చందాదారునిగా సాగుతున్నందుకు ఆనందిస్తున్నాను.

మీరు నా (అందరి) అభిమాన చిత్రకారులైన 'బాపు'గారి యొక్క విలువైన చిత్రాలు, విశేషాలు ప్రచురించిన 'రచన' సంచికలను చదివి ఎంతగానో పొంగిపోయాను.

నా ఆర్థిక పరిస్థితి మేరకు రు.1,116/-లు పంపుతున్నాను. స్వీకరించండి. 'రజతోత్సవ రచన సంపుటి' ఒకటి పంపండి.

మీ ప్రయత్నం గొప్పది. ఉడుతాభక్తితో... సదా... మీ...

– *యన్. కె. నాగేశ్వరరావు (పెనుగొండ)*

'రచనను అక్కున చేర్చుకుని నిలబెట్టినవారు పాఠకులు అంటూనే, వారిని 'రజతోత్సవ విహంగ వీక్షణ' సంచికకు దూరం చేస్తున్నారు. కనీసం 1116/-కు కాని సంచిక దొరక్క పోతే అక్కున చేర్చుకున్నవారు ఏమైపోవాలి? 10 రూ. చొప్పున 1000మంది కొంటేనూ 500/- చొప్పున 10 మందే కొంటేనూ ఉండే తేడా మీకు తెలియనిది కాదు.

ఈ ఉత్తరం మిమ్మల్ని కొంచెం ఆలోచింపచేస్తే చాలును.

– *డి.ఎస్. శంకర్ (వల్లలంక)*

*('రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' మీరనుకుంటున్నట్లు 'సంచిక' కాదు. విడిగా 'పుస్తకం' అన్న వివరం విస్పష్టంగా ప్రకటనలో తెలియజేయడం జరిగింది.*

*ఇదివరలో 516/716 పేజీల ప్రతిష్ఠాత్మక సంచికలు రు.90/ రు.116కే 'రచన'ను, అక్కునచేర్చుకున్న రచనాభిమానులకు, అందించిన విషయం మీరు మర్చిపోలేదనుకుంటున్నాను.*

*ఇప్పుడు మీరు ఇచ్చిన సలహా షేర్‌మార్కెట్‌లో బాగా అనుభవం ఉన్న వారికి మాత్రమే అర్థమయ్యేటట్లుంది. నాకంత పరిజ్ఞానం లేదు. ఆ జ్ఞానం బాగా అలవర్చుకొని డెబిట్/క్రెడిట్‌లు సరిచూసుకొంటూ వచ్చి ఉంటే 'రచన'ను ఇన్నేళ్లుగా నడపగలిగి ఉండేవాడినే కాదు. మరే రచనాభిమానీ మీలా ఆలోచించకపోవడం 'రచన' అదృష్టం! అదీ సంగతి! – సం॥)*

'రచన' రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి గురించి, అట్ట వెనుకవైపు వ్రాసిన వివరణ చాలా ఆకర్షణీయంగా ఉంది. గత కాలంలో 'జ్యోతి' మాసపత్రిక దీపావళి సంచిక ఇలాగే చాలా ఆకర్షణీయంగా ఉండేది. దాని కోసం ఆతృతగా ఎదురు చూసేవాళ్లం.

మీరు చేసే ఈ మహాయజ్ఞంలో నేను సైతం ఒక చిన్న సమిధనౌదామనుకుంటున్నాను.

దానికొరకు రూ.1161/- పంపుతున్నాను. దయతో స్వీకరించగలరు.

మీరు తలపెట్టిన మహాయజ్ఞం, అత్యంత జయప్రదంగా జరగాలని కోరుకుంటున్నాను. ఈ ప్రత్యేక సంపుటి కోసం,

పాఠకులంతా ఎదురు చూస్తూ ఉంటారనడంలో అతిశయోక్తి లేదు. అనేక శుభాకాంక్షలతో...

*– కె. రమణమ్మ (విశాఖపట్టణం)*

'రచన' నవంబరు – *'అమ్మ'* అనే కథ :

మురికి కాల్వకు ఒక పక్కన కంపూ, మరో వైపు ఇంపూ ఉండవు. పిల్లలను పొట్టలోనే చంపే ఆలోచనున్నవారు ఆడ యినా మగయినా మంచివారనలేము.

*– కట్టుకోలు సుబ్బారెడ్డి ( ఉయ్యూరు)*

యిందువెంట మీరు సూచించిన విధంగా రు.1116/– మొత్తానికి చెక్కు జతచేయడం జరిగింది. పాతికేళ్లుగా నేను 'రచనకు అభిమానిని. మీ సంరక్షణలో ప్రాణం పోసుకుని మావంటి ఎందరో రచనాభిమానులకు విందు భోజనం చేయి స్తున్న 'రచన', రజతోత్సవ సంపుటి కొరకు ఎదురు చూస్తూ... ఈ వెండి పిల్ల, బంగారు తల్లి కూడా కావాలని మనసా వాచా ఆకాంక్షిస్తూ... అ దేవదేవుని ఆర్థిక ఆలంబనలు మీకు అన్ని వేళలా లభించాలని ఆశిస్తూ... మా వంతు ఉడత సాయం ఎప్పుడూ మీ కుంటుందని హామీ యిస్తున్నాం.

'రచన' అభిమాన కుటుంబం...

*ముత్తుమారన్. జి (హైదరాబాద్)*

*'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'*కి నా వంతు సాయంగా రు. 5,116/– చెక్కు జతపరుస్తున్నాను.

పాతికేళ్ల నిర్విరామ కృషికి ఏం చెప్పినా, చేసినా తక్కువే!

మీరూ, మీ మానస పుత్రికైన 'రచన' కలకాలం జీవించాలనీ – ఇలాంటి ఎన్నో మైలురాళ్లు అధిగమించాలనీ కోరుకుంటూ...

*– అనామకుడు (డా॥ ఎ. యస్. రామశాస్త్రి)(హైదరాబాదు)*

పాతిక సంవత్సరాల మీ గారాలపట్టికి వెండి పుట్టిన రోజు ఘనంగా చేయడానికి పూనుకున్న మీకు ముందుగా నా హార్ధి కాభినందనలు, శుభాకాంక్షలు. 'రచన' రజతోత్సవ సంపుటి కోసం పట్టిన హారతిపళ్ళెంలో నేనూ పరమ సంతోషంగా, చిరు కానుకగా వెయ్యి నూట పదహార్లు వేస్తున్నాను.

'రచన'కూ, నాకూ ఋణానుబంధం ఉంది. 2005లో నా తొలి ప్రయత్నం ('రచన'లో) *'ముంగిట్లో మందారాలు'* (మే, 2005), మలి రచన *'జడబిళ్ళ'* (జూలై, 2006) – రెండూ *'కథాపీఠం'*ని అలంకరించగా, అక్టోబర్ 2011లో *'పలుకు తేనెల తల్లి పవళించెను'* కథ ప్రచురితమైంది. ఈ అయిదేళ్ళలో నేను ఏమీ రాయలేకపోయినా, 'రచన' మాత్రం ప్రతీ నెలా నా ముంగి ట్లోకి వస్తూనే ఉంది. చాలా ఏళ్లు మద్రాసులో వుండిపోవడం వల్ల 'రచన'తో పరిచయ భాగ్యం కల్గలేదు. తర్వాత్తర్వాత హైదరాబాదు వచ్చినప్పుడల్లా మా పెద్దక్క అల్లాడ స్నేహలత పుణ్యమాని, తను క్రమం తప్పకుండా తెప్పించుకున్న 'రచన'లు చదవడం మొదలైంది.

అల్లాడ స్నేహలతగారి *'తేనె మనసులు'*, *'రాధాకల్యాణం'* నవలలు మీరే ప్రచురించి ఇచ్చారు. ఆవిడ *'రాధాకల్యాణం'* నవల 'రచన'లో సీరియల్‌గా వేసి, ఆ సీనియర్ సిటిజన్‌ని ఎంత అందలం ఎక్కించారో నాకు బాగా తెలుసు.

మా పెద్దక్క క్రిందటేడే మమ్మల్ని వదిలిపెట్టి తన కిష్టమైన కృష్ణుడి దగ్గరకి వెళ్ళిపోయింది. 2005లో నా కథకి పట్టం కట్టాక, ఇక అక్క మీద ఆధారపడకుండా నేనే చందా కట్టడం మొదలు పెట్టి, ఇంతవరకూ కొనసాగిస్తున్నాను. నేనెంతో అపు రూపంగా, తీరిగ్గా చదివే పత్రిక ఇదేనని చెప్పడం అతిశయోక్తి కాదు... మిమ్మల్ని పొగడడమూ కాదు. మీ నిరంతర కృషికీ, మీ అక్షర ప్రేమకీ, వాగ్దేవికి మీరిస్తున్న నీరాజనానికీ నిదర్శనం మాత్రమే! మనసులో ఉబుకుతున్న అభిమానానికి ఇంతకన్నా గొప్పగా చెప్పడానికి రావడం లేదు మరి!

2006, 2007లో వెలువడిన *'కథావాహిని'* పుస్తకాల్లో నా రెండు కథలూ చోటుచేసుకోవడం కూడా నాకు బంగారు పతకం పట్టినంత సంతోషాన్ని కల్గించాయి. నేనూ బాగానే రాయగలనని వెన్ను తట్టింది 'రచన'.

'రచన'లో వస్తున్న కథలకి గీటు పెట్టించనక్కరలేదు. అవి మేలిమి బంగారమే నిస్సందేహంగా!... అందుకే విలువున్న పత్రికగా పేరొందింది. అంతేకాదు, కొత్తా పాతా రచయితలనే పక్షపాతమూలేదు పాపం! ఏమైనా మీ కొండంత ప్రయత్నా నికి చాలా చిన్ని చేయూతగా ఈ ఉత్తరంతో పాటు రూ. 1,816/ –కు చెక్కు పంపిస్తున్నాను. ఇందులో రూ. 1116/– రజతోత్సవ సంచికకూ, రూ. 700/– చందా మరో రెండేళ్లు పొడిగించడా నికి (సబ్. నెం.2726). నవంబరు 2016తో నా చందా ముగిసినట్టుగా మొన్న ఫోను చేస్తే చెప్పారు మీరు. అన్నట్టు ఎప్పుడు ఫోను చేసినా వివరాలు విసుక్కోకుండా ఓపిగ్గా చెబుతు న్నందుకు ధన్యవాదాలు.

ఇక నాక్కాడ రజతోత్సవ సంపుటి సంక్రాంతి కానుకగా వస్తుందని ఆత్రంగా ఎదురు చూడ్డమే పని. అది రాని వాళ్ళతో పంచుకోవాలని కూడా ఆశగా ఉంది. ఇక జనవరి రావడమే తరువాయి.

మీకు శ్రీమన్నారాయణుడు మీరనుకున్న అయిదారేళ్ళు కాదు, మరో మూడు, నాల్గింతలు కలిపి ఆయురారోగ్యాల్ని ప్రసాదించి, ఆశీర్వదించమని మనసారా కోరుకుంటూ...

హృదయపూర్వక నమస్కారములతో

*– శిద్దాబత్తుల సుభాషిణి (సికింద్రాబాదు)* ✪




**నం**దమూరి తారక రామారావు 'తెలుగుదేశం' పార్టీ పెట్టి, కేవలం తొమ్మిది నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నిక య్యారు. ఇదొక చారిత్రాత్మక ఘట్టం. ఈ ఘట్టం ముగిసిన ఆరు నెలలకు అయోధ్య నుంచి పిలుపు! ఆ రోజుల్లో హైదరా బాదుని అయోధ్యగా పిలుచుకునేవాళ్లం – రామరాజ్యం సాగు తోందని. అన్నగారి పిలుపు వినగానే ఏదో సినిమా ప్రతిపాదన కావచ్చనుకున్నారు.

బాపురమణ రెక్కలు కట్టుకుని హైదరాబాదులో వాలారు.

"బ్రదర్! డబ్బున్న వారి పిల్లలు కాన్వెంట్ స్కూల్స్‌లో నాణ్య మైన విద్యను కొనుక్కుంటున్నారు. పేద పిల్లలు వసతులున్న బడులు లేక, సరైన చదువులు లేక మిగిలిపోతున్నారు. ఇలా జరక్కూడదు. మనం ఏదో ఒకటి చెయ్యాలి. గ్రామీణ పేద పిల్లలు కనీసం మన దేశ పటాన్ని, గ్లోబ్‌ని కూడా చూడలేకపోతు న్నారు. మనం అత్యున్నత బోధనా పరికరాలను రూపొందిం చాలి. టీచింగ్ ఎయిడ్స్‌ని విడియోలో చిత్రీకరించాలి. ప్రాథమిక విద్యను – అంటే ఒకటి నించి ఐదు తరగతుల దాకా పూర్తి సిలబస్‌ని – విడియో టేప్స్‌లో తయారు చెయ్యాలి. వాటిని ప్రదర్శిస్తూ ఉపాధ్యాయుడు పిల్లలకు పాఠాలు చెబుతాడు. ఆసక్తి కరంగా ఉండడమే కాక బాగా బుర్రకెక్కుతాయి చదువులు. నా కోసం ఈ సమాజం ఎంతో చేసింది. నేనెంతో రుణపడ్డాను. కొంతైనా రుణం తీర్చుకోవాలి. ఇది నా బ్రెయిన్ ఛైల్డ్!... మీ చేతుల్లో పెడుతున్నా" అంటూ అభ్యర్థించారు ఎన్టీఆర్.

ఇది వూహించని ప్రపోజల్.

వారిపై వుంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెల్పారు.

"... కాని మేం పెద్దగా చదువుకోలేదు. ఎంతవరకు మీ మాట నిలబెడతామో తెలియదు. అయినా ప్రయత్నిస్తాం... " అన్నారు బాపురమణ.

"దీనికి కావల్సింది గొప్ప గొప్ప చదువులు కాదు. కామన్ సెన్స్. విజువల్ మీడియాపై పట్టుండాలి. ఇవి మీకున్నాయ్. ఆల్ ది బెస్ట్..." అన్నారు అన్నగారు.

ముందుగా పైలట్

ముందుగా మా ఊరు (వరహాపురం – తెనాలికి దగ్గర్లో ఉంది) వెళ్లాం. మాది గ్రామీణ ప్రాంతం. మా నాన్న టీచర్ మేనేజర్‌గా పని చేశారు. అంటే సొంత స్కూలు ముప్ఫై ఏళ్లకు పైగా నడిపారు. మా సొంత స్థలంలోనే బడి పాకలు ఉండేవి. ప్రాథమిక పాఠశాల, అంటే ఐదు తరగతుల వరకూ, ఉండేది. ఆయన అనుభవాలు, అప్పట్లో వారు తయారు చేసుకున్న చిన్న చిన్న బోధనా పరికరాలు, ఛార్టులు – ఇంకా అనేక అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ రోజుల్లో పల్లెల్లో ఉండే ఎయిడెడ్ స్కూల్స్‌కి మంచి పేరుండేది. ఒక మంచి లక్ష్యంతో నడిపేవారేగాని విద్యని వ్యాపారం చేసే వుద్దేశంతో కాదు. ప్రభుత్వం ఇవ్వాల్సిన 'ఎయిడెడ్ గ్రాంట్స్' ఎప్పుడో ఆర్నెల్లకో ఏడాదికో విడుదల అవుతుండేవి. అయినా పిల్లల చదువులు ఏమాత్రం కుంటుపడేవి కావు. అనేక మౌలిక విజ్ఞానాంశాలను సుబోధకంగా నేర్పేవారు. ఆ తర్వాత జిల్లా పరిషత్ ఆధీనంలోకి ఆ స్కూల్స్ వెళ్లాయి. దీక్షా దక్షతలున్న టీచర్స్ కొరవడ్డారు. చదువులు దెబ్బ తిన్నాయి. ఇక అప్పుడే 'ప్రైవేట్లు' మొదలైనాయి. చిన్న చదువులకి సైతం బస్తీలకు వలస వెళ్లే దుర్దశ ఏర్పడింది.

ఋతువులు, వాటి ధర్మాలు, తెలుగు సంవత్సరాలు, కార్తెలు, శతక పద్యాలు, దేశభక్తి పాటలు – ఇవన్నీ పోయి 'న్యూ సిలబస్' మాత్రం మిగిలింది.

ఎన్టీఆర్ ఆ ఓల్డ్ స్కూల్లోంచి వచ్చిన విద్యార్థి. ఆ చదువుల విలువ ఆయనకు తెలుసు. అందుకే ఈ ఆలోచన వచ్చింది.

సరే, తిరుగు ప్రయాణంలో బాపురమణలు కొన్ని పల్లెల్లో ఆగారు. మేం చిన్న కెమెరా యూనిట్‌తో వెళ్లాం కాబట్టి అక్కడి విశేషాలన్నీ రికార్డ్ చేశాం. తిరిగి మద్రాసు వచ్చాక, ఇప్పుడున్న పరిస్థితులు, దృశ్య శ్రవణ మాధ్యమంలో రూపొందించే శైలిని చూపుతూ విడియో టేపుల్లో రెండు నివేదికలు సిద్ధం చేశారు. హైదరాబాదు వెళ్లి ముఖ్యమంత్రికి చూపించారు.

ఆయన పైలట్ ప్రోగ్రాం చూసి చాలా తృప్తి పడ్డారు.

"నేను కోరుకున్నది ఇలాగే"నన్నారు.

ఒక్కొక్క తరగతికి పది గంటల వ్యవధి కావాలి. ఒక్కో పాఠం అయిదు నించి ఏడు–పది నిమిషాలుంటుంది. ఈ పాఠం టేపును ప్రదర్శిస్తూ, ఉపాధ్యాయుడు పూర్తిగా యెరుక పరుస్తాడు. భూమి తన చుట్టూ తాను ఎలా తిరుగుతోందో సూర్యుని చుట్టూ ఎలా తిరుగుతోందో పిల్లలకు స్పష్టంగా కళ్లకు కడుతుంది. అలాగే అన్నీను. మనిషి శరీర భాగాలు, అవి ఎలా పని చేస్తాయి అనే పాఠాన్ని విడియోలో ప్రదర్శించి చూపవచ్చు. అప్పుడున్న సిలబస్‌లో కొన్ని అసంబద్ధ అంశాలను తొలగించాలని బాపు రమణలు సూచించారు. అవి ఎలాంటివంటే – ఒక త్యాగమూర్తి హంపన్నపై రెండో తరగతిలో పాఠంలో ఉంది. అత్యాచారానికి

గురికాబోయిన ఒక మహిళను రక్షించే క్రమంలో హంపన్న బలి అవుతాడు. మంచిదే.. కాని ఆ దశలో పిల్లలకు అత్యాచారం గురించి వివరంగా చెప్పడం ఇబ్బంది అవుతుందని చెప్పారు. భక్త రామదాసు పాఠం. సర్కార్ సొమ్ముతో ఆలయం నిర్మించాడని దాని సారాంశం. ఇంకా ఇలాంటి మరికొన్నింటిని తీసెయ్యడానికి అధికారికంగా అంగీకరించారు.

*బాధ్యతలు స్వీకరించారు*

అన్నగారి ఆజ్ఞ మేరకు బాపురమణలు సినిమాలను కొన్నాళ్లు పక్కన పెట్టడానికి నిర్ణయించుకున్నారు. మా కాలానికి విలువ ఇచ్చేలా మీ ప్రభుత్వ యంత్రాంగం సహకరించాలని బాపురమణ కోరారు. అన్నగారు అభయం ఇచ్చారు. వారు ఎప్పుడు ఈ పని మీద హైదరాబాదు వెళ్లినా లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌లో వారి బస. వారిద్దరికీ స్టేట్ గెస్ట్ హోదా కల్పించారు. విడియో పాఠాల నిర్మాణ బాధ్యతలన్నీ వారికి అప్పగించారు. రమణ ప్రాథమిక విద్యను స్టడీ చేయడం మొదలు పెట్టారు. పిల్లలకు ఆటగా పాటగా చదువు ఎలా చెప్పాలి? దీన్నొక సవాలుగా తీసుకున్నారు. ఇతర దేశాల్లో ఇలాంటివి వచ్చాయేమో అధ్యయనం చేశారు. కొన్ని వచ్చినా అవి పై స్థాయిలో ఉన్నాయి.

వారి పద్ధతిలో వారు రూపకల్పనకు శ్రీకారం చుట్టారు.

దీక్షతో ఒక తపస్సులా సాగించారు.

*మంచి టెక్నీషియన్లు*

వీటిని విడియోగా యు-మాటిక్ ఫార్మేట్‌లో చిత్రీకరించాలి. ఆ టేపులు ఎక్కువ రిజల్యూషన్‌లో దాదాపు ఫిలిమ్ స్థాయిలో ఉంటాయి. కెమెరామన్‌గా పి.ఆర్.కె.రాజు, సౌండ్ రికార్డిస్టుగా సౌండ్ రాజు, ఎడిటర్ రాజు – యిలా ముగ్గురు రాజులు ఈ ప్రాజెక్టుకి దొరికారు.

ఈ ముగ్గురూ వారి వారి వృత్తి నైపుణ్యాల్లో రత్నాలు.

*తోట తరణి వేసిన సెట్*

లెక్కల పాఠం కోసం వీనస్ స్టూడియోలో ప్రఖ్యాత కళా దర్శకుడు తోట తరణి ఫైబర్ గ్లాస్‌తో అర్థవంతమైన సెట్ వేశారు. అది అంకెలతో చూడముచ్చటగా ఉంటుంది. నేల మీద తొక్కుడు బిళ్ల గడులు. పిల్లలు ఆడుతూ అంకెలు, కూడికలు నేర్చుకుంటారు.

కూడికలు, హెచ్చవేతలు, భాగాహారాలు నేర్పడానికి కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మల్ని వాడారు. 'ఏడు చిలకల పక్కన అయిదు చిలకలు వాలాయి. మొత్తం ఎన్ని?' అంటూ ఆసక్తితో పాటు మన హస్తకళలను పరోక్షంగా పరిచయం చెయ్యడం దీని ఆంతర్యం.

మహాబలిపురంలో ఒక బడిపాకని అందంగా నిర్మింపచేశారు. బడితోట పెంచారు. కొన్ని పాఠాలను అక్కడ చిత్రీకరించారు. మదనపల్లి దగ్గర రుషివ్యాలీలో అక్కడి చక్కని ప్రకృతిలో కొన్నింటిని తీశారు. సుమారు పదిమంది పిల్లలు, ఒక పంతులయ్య లేదా పంతులమ్మతో అనేక ప్రదేశాలకు సంచారం చేశారు. ఒక పంట గురించి చెప్పేటప్పుడు ఆ చేను దగ్గరకు ప్రత్యక్షంగా తీసుకువెళ్ళడం, అలాగే చేతివృత్తులు, రకరకాల జంతువులు, పక్షులు చూపుతూ పాఠం చెప్పించడం జరిగేది.

ఈ ఘట్టం పూర్తయాక బోలెడు ఫైల్ షాట్స్ సేకరించి వాటిని సందర్భోచితంగా పొదిగేవారు. ఇంకా ఎన్నో నగిషీలు అవసరమయ్యేవి.

*యానిమేషన్ శాఖ*

పాఠాలకు అవసరమైన ఘట్టాలు, నీతి కథలు, నీతి పద్యాలు యానిమేషన్‌లో సిద్ధం చేశారు. సుప్రసిద్ధ కార్టూనిస్ట్ జయదేవ్ బాబు ఈ శాఖను నిర్వహించేవారు. ఆయనతో బాటు మిత్రులు ప్రొఫెసర్ గోపాల్ యానిమేషన్ శాఖకు సహకరించేవారు. ఈ మహాయజ్ఞంలో అదొక వేరే యజ్ఞం. బాపు *'కీ డ్రాయింగ్స్'* యిస్తే వాటిని పూరించి, సమగ్ర పరిచేవారు జయదేవ్‌బాబు. తర్వాత వాటిని ఓపిగ్గా సెల్స్ మీదకు ఎక్కించేవారు. ట్రాన్స్‌పరెంట్‌గా ఉండే దళసరి పేపర్స్‌ని సెల్స్ అంటారు. వాటి కలర్స్ కూడా వేరుగా వుంటాయి. కథలోని పాత్రల కదలికను బట్టి ఆయా బొమ్మల కవళికలను చిత్రీకరించాల్సి ఉంటుంది. ఒక చిన్న కదలికకు ఎన్నో సెల్స్ మీద పెయింట్ చెయ్యాలి.

తర్వాతి ఘట్టం ప్రసాద్ లాబ్స్‌లో ఉంటుంది. అక్కడ సింగిల్ ఫ్రేమ్ వర్టికల్ కెమెరా ఉంటుంది. సినిమా టైటిల్స్‌ని ఈ కెమెరాతోనే షూట్ చేస్తూ ఉంటారు. బొమ్మలేసిన సెల్స్‌ని అక్కడ ఒక్కొటొక్కటిగా ఎక్స్‌పోజ్ చేసి 35 ఎమ్ ఎమ్ ఫిలింపైకి ఎక్కించాలి. దానికి చాలా లెక్కలుంటాయి. అవన్నీ జయదేవ్‌బాబుకి క్షుణ్ణంగా తెలుసు కాబట్టి ఆ ప్రకారం దగ్గరుండి చేయించేవారు. ఆ నెగెటివ్‌ని ప్రింట్ చేశాక, దాన్ని ప్రత్యేక యంత్రంపై విడియో టేపుకి ఎక్కించాలి. అప్పుడు కావల్సినట్టు ఎడిట్ చెయ్యాలి.

ఈ పని ద్వారా సెల్ యానిమేషన్ కళలో జయదేవ్ విశేష అనుభవం గడించారు.

*సంగీతం*

బాపురమణల అభిరుచి అందరికీ తెలిసిందే! పాఠాలలో భాగంగా, *'మా తెలుగు తల్లికీ మల్లెపూదండ...'* పాటను నాడు టంగుటూరి సూర్యకుమారి పాడిన ట్యూన్‌లోనే పి.సుశీల చేత పాడించి రికార్డ్ చేశారు (బాపురమణలు అంతకు ముందు *'బులెట్'* సినిమా కోసం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చేత కూడా *'మా తెలుగు తల్లికీ...'* పాట పాడించారు). నిజానికి ఈ పాట ఎన్టీఆర్‌తోనే పునర్వైభవం తెచ్చుకుంది. ఆయన పదవిలోకి వచ్చాక ఈ పాట రాష్ట్ర గీతంగా మార్మోగింది.

పాఠాలలో కూడా నేపథ్యంలో పూరింపుకి కొద్దిగా సంగీతం అవసరమని భావించారు. మరీ ముఖ్యంగా యానిమేషన్స్‌కి చిన్న చిన్న సౌండ్ ఎఫెక్ట్స్ అవసరం. వీటన్నిటికీ గాను ఒక కీబోర్డ్ ప్లేయర్ కావల్సి వచ్చింది. దిలీప్ అని మంచి కుర్రాడు, అప్పటి దాకా ఇళయరాజా ఆర్కెస్ట్రాలో కీబోర్డ్ వాయించేవాడు.



బాపుగారి పెద్దబ్బాయి వేణుగోపాల్‌కి పద్మ శేషాద్రి స్కూల్‌లో క్లాస్‌మేటు. దిలీప్ సరేనని మా పని ఒప్పుకున్నాడు. ఒక ఆటోకి సరిపడా సామానుతో వచ్చేవాడు. చాలా ఓర్పుతో, నేర్పుతో కావల్సిన స్వరాలు, శబ్దాలు సమకూర్చేవాడు.

బాపుకి చాలా నచ్చాడు.

*'ఇతను సంగీతంలో అసాధ్యుడు. ఎంతో సాధించి ఎక్కడికో వెళతాడు చూస్తూ ఉండం'*డని బాపు తెగ మెచ్చుకునేవారు.

అసలు కీబోర్డ్ వాదనలో అంత నైపుణ్యం ఉంటుందా? మీట నొక్కితో అదే మోగుతుందనుకునే నాకు బాపు మాటలు వింతగా తోచేవి.

చాలా వినయ సంపన్నుడు. స్నేహశీలి. అతనికి బోలెడు నమ్మకాలుండేవి. దిలీప్ పేరుని దులీప్ (డియుఎల్ఇఇపి)గా రాసి చెక్కులు ఇవ్వాలి. సంఖ్యాశాస్త్రం మీద నమ్మకం. దాదాపు నాలుగు సంవత్సరాలు మేమిద్దరం మంచి మిత్రుల్లా కలిసి తిరిగాం. అప్పుడే మద్రాస్ అశోక్ నగర్‌లో తనింటి వెనకాల గదిని స్టూడియోగా తయారు చేయించుకుంటున్నాడు. వ్యాపార ప్రకటనల జింగిల్స్‌కి కీబోర్డ్ ప్లే చేసేవాడు. ఇంత ఎందుకు చెప్పానంటే ఆ దిలీప్ ఇప్పటి *'ఏ.ఆర్.రెహ్మాన్'*.

నాటి బాపు మాటలు నిత్యం నాకు గుర్తొస్తూ ఉంటాయి.

*ఎందరో హేమాహేమీలు*

ఆ రోజుల్లో టివి వ్యాపార ప్రకటనల్లో అద్భుతాలు సృష్టిస్తున్న శ్యామ్ రామన్న కార్యస్థానం బొంబాయి. ప్రసిద్ధ అణుశాస్త్రవేత్త రామన్నగారి అబ్బాయి (అలాగని పరిచయం చేస్తే కొంచెం అలిగి ఎందుకవన్నీ అనేవాడు). విడియో పాఠాల కోసం, గ్రాఫిక్స్ చేయించుకోడానికి బొంబాయి శ్యామ్ రామన్న దగ్గరకు వెళ్తుండేవాళ్లం. ఆ రోజుల్లో ఆయనొక *'విజ్‌కిడ్'*. మేము పని చేశాక, బాపు ప్రతిభకు శ్యామ్ ముగ్ధుడయ్యాడు (ఆ వైనాలన్నీ లోగడ *'రచన'*లోనే నేను రాశాను).

ఈ పాఠాలు చేస్తున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా మాత్యులుగా గాలి ముద్దు కృష్ణమనాయుడు, ఇంద్రారెడ్డి, యెర్నేని సీతాదేవి మారుతూ వచ్చారు.

శాఖ ఎవరిదైనా మొత్తం పెత్తనం పెద్దాయనదే!

ఇక్కడొక చిన్న సంఘటన చెప్పాలి. ఆ రోజుల్లో దూరదర్శన్‌లో రామానంద సాగర్ *'రామాయణం'* వస్తుండేది. పొద్దున పూట ఆ వేళలో నగరాల్లో, పట్టణాల్లో కర్ఫ్యూ పెట్టినట్టుండేది.

ఆ ఉదయం ఆబిడ్స్‌లో ముఖ్యమంత్రి నివాసంలో మీటింగ్ ఉంది. బాపురమణలు, విద్యాధికారులు, ఇతరులతో సమావేశం. నాటి విద్యాశాఖ మంత్రి సీతాదేవి అరగంట ఆలస్యంగా సమావేశానికి వచ్చింది. "క్షమించాలి, రామాయణం చూసొచ్చే సరికి కాస్త ఆలస్యమైంది" అని చెప్పుకుంటే అన్నగారు నవ్వి వూరుకున్నారు.

మర్నాడు 'ఈనాడు' పత్రికలో *'రామాయణం చూసి ఆలస్యంగా వచ్చిన సీతమ్మ'* అనే శీర్షిక కింద ఈ వార్త వచ్చింది.

*గొప్ప పథకం*

బాపురమణలు మనసుపెట్టి చేశారు. అందరికీ నచ్చాయి. నాటి ప్రధాని పి.వి. నరసింహారావు మెచ్చుకున్నారు. అన్ని రాష్ట్రాల కోసం మిగిలిన భాషల్లో కూడా చేయిద్దామన్నారు. ఎంత పట్టుదలగా చేసినా ముప్ఫై గంటల నిడివి కంటే చేయలేక పోయారు. మూడో తరగతి సిలబస్ వరకూ పూర్తయింది. తర్వాతవి చేస్తుండగా ఎన్టీఆర్ దిగిపోవడం... అదే వేరే కథ!

***ఇంతకీ పథకం ఏమైంది?***

అద్భుతంగా పాఠాల రూపకల్పన జరిగింది. ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా కృష్ణా, చిత్తూరు, నల్గొండ జిల్లాలో ప్రవేశపెట్టారు. ప్రతి స్కూలుకి కలర్ టివి, విసిపి, పాఠాల విడియో క్యాసెట్లు అందజేశారు. కొద్దిచోట్ల మంచి ఫలితాలు వచ్చినట్లు వార్తలొచ్చాయి. చాలా చోట్ల టివిలు, విసిపిలు దుర్వినియోగమైనాయి.

ఆ రోజుల్లో కరెంటు కొరత తీవ్రంగా వుండేది. మరీ పల్లెల్లో పగలసలు విద్యుచ్ఛక్తి వుండేది కాదు. అవన్నీ ముందే ప్రస్తావనకు వచ్చినా అధికారులు ఆ సమస్యను పైకి రానీయలేదు. ఇంకో ముఖ్య విషయం – ఎన్టీఆర్ పవర్‌లోకి వస్తూనే గ్రామకరణాలను, మునసబులను తీసేశాడు. ఇప్పుడు వీటిని ప్రవేశపెట్టి పల్లెల్లో టీచర్స్‌ని తీసేస్తారని పెద్ద వదంతి లేచింది. ఇవి కేవలం బోధనా సాధనాలు మాత్రమేనని చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు. దాంతో చాలా మంది ఈ పథకాన్ని తప్పుదారి పట్టించారు. సర్పంచ్‌లు కొన్నిచోట్ల బ్లూ ఫిలిమ్స్ చూసుకోవడం మొదలు పెట్టారు. దాంతో కథ కంచికి వెళ్లింది.

ఏమైనా ఈ పథకం ప్రపంచంలోనే తొలిసారి రూపకల్పన జరిగింది – అదీ ఎన్టీఆర్ ఆలోచనల్లో.

*బాపురమణల కెరీర్‌లో చెప్పుకోతగిన గొప్ప కల్పన!*

✪

ప్రతి పాఠశాలకీ ఒక టెలివిజన్ సెట్టు – ఈ పాఠాలున్న విడియో టేపులు 45, వాటిని ప్రదర్శించడానికి విడియో కాసెట్ ప్లేయర్ యంత్రం ఇస్తున్నారు.



మొదటి దశలో 600 పాఠశాలలో ఈ బోధన ప్రారంభిస్తారు. నల్లగొండ, కృష్ణా, చిత్తూరు జిల్లాలలో రెండేసి వందల పాఠశాలలు ఎన్నిక చేశారు. ఈ 600 మంది ఉపాధ్యాయులకు ఈ యంత్రాలు ఉపయోగించడంలో శిక్షణ ఇచ్చారు.



టేపులలో ఉన్న కొత్త పాఠాలను ఎలా ఉపయోగించాలో బోధపరిచారు.

ఏ పాఠం ఎన్నిసార్లు చూపించాలి, చూపించాక పిల్లలకు అది ఎలా బోధపరచాలి, వాళ్లకి సరదా ఉత్సాహం కలిగేలా ఎలా మాట్లాడించాలి – ఇవన్నీ సూచిస్తూ ఒక ప్రత్యేక ఉపాధ్యాయ కరదీపికను అచ్చు వేశారు.



ఈ సంవత్సరంలోనే క్రమంగా మరో 400 పాఠశాలల్లో కూడా ఈ పద్ధతి ప్రవేశపెడతారు. పై విద్యా సంవత్సరంలో – అంటే జూన్ 88లో ఇంకా విస్తరిస్తారు. క్రమక్రమంగా 3, 4, 5 తరగతుల వరకూ పాఠాలన్నీ విడియో బోధనా విధానం కిందనే రూపొందించి అందిస్తారు.



మొదటి సంవత్సరం పొడుగునా ఈ కొత్త పద్ధతిలో ఉండే సాధక బాధకాలను, మంచి చెడ్డలను పరిశీలించి వివరాలు సేకరిస్తారు...

క్రమంగా 90 లక్షల మంది బాలబాలికలను నవతరం విద్యార్థులుగా రూపొందించడానికి ఈ విధానం ద్వారా కృషి జరుగుతుంది.

ఈ విడియో పాఠాల ద్వారా పిల్లలకే కాక, సాయంకాలపు వేళలలో చదువు మీద సరదా ఉన్న పెద్దలకు కూడా విద్య నేర్పడానికి ప్రయత్నం జరుగుతుంది.



రచన, కూర్పు : శ్రీరమణ

# భారతదేశంలో ప్రప్రథమంగా...

ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్యాబోధనకు



## విడియో పాఠాలు

## దృశ్యశ్రవణ విద్యాబోధనా విధానం

ప్రారంభకులు

## గౌ|| శ్రీ నందమూరి తారక రామారావు

ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

17 జూన్ 1987, బుధవారం సాయంత్రం 6-30 గం.లకు
లలిత కళా తోరణం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాదు.




స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : 'యడ్లపాటివారి ఇల్లు' ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు - 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు - 500 020


ఒక సెల్‌ఫోను కొనుక్కుని
సెల్ఫీలు తీసుకోండి అంటే ఆయన
వినరు బాబాయ్!!
జయదేవ్


నా వీపు మీదికి
వాలి కూచోవా? అందరూ
నేనేదో ఫీట్లు చేస్తున్నానని
చూస్తున్నారూ..?!
జయదేవ్


బెస్టు కస్టమర్లు గురూ... నెలకోసారి
తగువు తెసుకుని టీవీ పగలగొట్టుకుంటారు!
జయదేవ్




సాదా సీదాగా రజతోత్సవ సంవత్సరం దాటిపోదాం అనుకున్నా, ఓ ఆత్మీయ మిత్రుడి పట్టుదల కారణంగా రజతోత్సవ సంచికకు శ్రీకారం చుట్టక తప్పలేదు. ఒకసారి అంకురార్పణ జరిగిన తర్వాత ఆలోచనల పరిధి పెరిగి ఆ ప్రయత్నం వటుడింతై అన్న చందాన విస్తృతమైపోతోంది.

కేవలం కొన్ని ప్రముఖ రచనలను గుదిగుచ్చి తయారు చేయడం ఇలాంటి సందర్భాలలో పరిపాటి. అలా కాకుండా పాతికేళ్ల 'రచన' ప్రస్థానాన్ని సవివరంగా అవలోకనం చేయాలన్నది మా అభిలాష!

✪ ✪ ✪

ఈ పాతికేళ్లలో 'రచన'ను సుసంపన్నం చేసిన వారెందరెందరో ...... వారందర్నీ సూచనామాత్రంగానైనా పేరు పేరునా తలచుకోవడం మా విధి, విద్యుక్తధర్మం!

ఈ సంపుటిలో గత పాతికేళ్లలో అందించిన శీర్షికల నమూనాలు; కొన్ని విలక్షణ రచనలు; కథలు; కార్టూన్లు; రంగుల బొమ్మలు; మరింకెన్నెన్నో విశేషాలు దర్శనమిస్తాయి. ఏతావాతా 294 సంచిక(1,224 రంగుల పేజీలతో కలిపి మొత్తం 30,440 పేజీలు)లలో ప్రచురింపబడిన రచనా సంపదను కేవలం నాలుగు వందల పేజీలలో చూపించబూనడం అసాధ్యమే అయినా కొంతలో కొంతయినా సాధ్యమనిపించేలా చేయగలమనుకుంటున్నాము.

'రచన' ఎందరో నూతన రచయితలతో సహా రచయితలుగా రూపాంతరం చెందిన పాఠకులకు వేదిక అయింది. వారందరూ ఈనాటికీ సాహితీ సేవను కొనసాగిస్తున్నారు. అలాంటి వారి కథలూ తప్పక ఉంటాయి. ప్రత్యేక కారణాల నేపథ్యంలో ఎంపిక చేయబడిన కొందరు ప్రముఖుల కథలుంటాయి – ఆ నేపథ్య వివరణతో.

ప్రారంభం నుంచీ 'రచన'తో మమేకమై విడదీయరాని అనుబంధమేర్పరచుకున్న ఇద్దరు ప్రముఖ రచయితల విపులమైన విశ్లేషణాత్మక వ్యాసాలు రెండు 'రచన' పాతికేళ్ల ప్రస్థానాన్ని సవివరంగా పరిచయం చేస్తాయి. అలనాటి సాహితీ దిగ్గజాల సమూహ ఛాయాచిత్రాలు రెండు అదనపు ఆకర్షణ! శ్రీపాద లాంటి సుప్రసిద్ధులైన కొందరు ప్రముఖ రచయితల అపురూప ఉత్తరాలు మరీ ప్రత్యేకం!

పద్దెనిమిదేళ్ల తర్వాత ఓ ప్రముఖ రచయిత రాసిన సరికొత్త కథ మరో విశేష ఆకర్షణ అయ్యే అవకాశం మెండుగా ఉంది,

ఎవరూ ఊహించలేని ఒక 'విశేష విభాగం' కూడా ఈ సంపుటిలో చోటుచేసుకోగలదనుకుంటున్నాము.

✪ ✪ ✪

ఈ సంపుటి మామూలు పత్రికగా కాకుండా ప్రత్యేకంగా పుస్తక రూపంలో 'మంచి కాగితం'తో వెలువడుతుంది. ఇప్పటి ఉజ్జాయింపు అంచనా ప్రకారం ఈ సంపుటి 1/4 డెమి సైజులో 400 వందల పేజీలకు తగ్గదనుకుంటున్నాము.

ఖర్చు మూడు లక్షల పైమాటే!

'రచన'ను ఇన్నేళ్లుగా అక్కున చేర్చుకుని నిలబెట్టిన వారు రచనాభిమానులైన పాఠకులేనన్నది నిర్వివాదాంశం! అందుకే వారిని కూడా తప్పకుండా ఈ బృహత్ ప్రయత్నంలో పరోక్ష భాగస్వాములను చేయాలన్న సంకల్పం కలిగింది. ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని వారికి మాత్రమే పరిమితం చెయ్యాలని కూడా అనుకుంటున్నాము.

1, 5, 10, 15, 20 సంఖ్యలలో ఒకదానిని నూటపదహారు రూపాయలకు ముందు చేర్చి ఈ క్రతువులో భాగస్వామ్యం పొందవచ్చును. రచనాభిమానులు పెద్ద మనసుతో వితరణ చూపి ఈ సంపుటిని సొంతం చేసుకోగలరనే ఆశాభావం! ఆ విధంగా ఈ 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ప్రచురణలో రచనాభిమానులు సైతం పాలు పంచుకోవచ్చును.

మీరందించబోయే పౌష్టికాహారం మాకు డిసెంబరు, 15 లోపల అందితే చాలు!

విదేశాల్లో ఉన్న రచనాభిమానులకు వారి ఇండియా చిరునామాకి మాత్రమే ఈ సంపుటి పంపగలము. కొత్త పంటలు చేతికొచ్చే సంక్రాంతికి ఈ పుస్తక పంట కూడా మీ కరకమలాలను అలంకరించగలదనుకుంటున్నాము.

పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మావంతు!
ఒక పత్రిక రజతోత్సవ సంచిక ఇలా కూడా ఉంటుందా అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!
'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ప్రచురణలో భాగస్వామ్యం కోసం మీరు పంపదలచిన విరాళాలు మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా 'రచన' పేరిట పంపగలరు.